క్లుప్తంగా

వలంటీర్‌కు మంత్రి మేరుగు నాగార్జున పరామర్శ



వలంటీర్‌ను పరామర్శిస్తున్న మంత్రి మేరుగు నాగార్జున

మద్దిపాడు: అనారోగ్యంతో ఆస్పత్రిలో చేరిన వలంటీర్‌ను వైఎస్సార్ సీపీ సంతనూతలపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామంత్రి మేరుగు నాగార్జున శుక్రవారం పరామర్శించారు. మండలంలోని దొడ్డవరప్పాడు గ్రామానికి చెందిన వలంటీర్ బొడ్డు సాయిరామ్ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ ఒంగోలులోని ఒక ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. సమాచారం తెలుసుకున్న మేరుగు నాగార్జున ఆస్పత్రికి వెళ్లి వలంటీర్‌ను పరామర్శించారు. అతని పరిస్థితి గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రి నిర్వాహకులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. సాయిరామ్ త్వరగా కోలుకునేలా చూడాలని తెలిపారు. మంత్రి వెంట దొడ్డవరప్పాడు గ్రామ సర్పంచ్ బెజవాడ రాము, ఎంపీటీసీ బొమ్మల దేవదాసు, పలువురు గ్రామస్తులు, వలంటీర్లు ఉన్నారు.

గిరిజన పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

చీమకుర్తి: చీమకుర్తి గరికమిట్టలోని ఏపీ గిరిజన గురుకుల బాలుర పాఠశాలలో 2024–25 విద్యా సంవత్సరానికి విద్యార్థుల ప్రవేశానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ప్రవీణ్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 3 నుంచి 9వ తరగతి వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు చెప్పారు. 3వ తరగతిలో 40 సీట్లు, 4వ తరగతిలో 36, 5వ తరగతిలో 30, 6వ తరగతిలో 28, 7వ తరగతిలో 19, 8వ తరగతిలో 11, 9వ తరగతిలో 17 సీట్లు ఖాళీగా ఉన్నట్లు వివరించారు. అర్హత ఉన్న విద్యార్థులు వారి తల్లిదండ్రుల ద్వారా ఈ నెలాఖరు వరకు దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. పూర్తి వివరాలకు చీమకుర్తి గరికమిట్టలోని గిరిజన గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్‌ను సంప్రదించాలని సూచించారు.

శిక్షణకు గైర్హాజరైన పీఓ, ఏపీఓలకు షోకాజ్ నోటీసులు

ఒంగోలు అర్బన్: సాధారణ ఎన్నికల్లో భాగంగా ప్రిసైడింగ్ అధికారులు (పీఓ), అదనపు ప్రిసైడింగ్ అధికారులు (ఏపీఓ)లకు ఈ నెల 2వ తేదీ మూడవ దశ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఆ శిక్షణకు గైర్హాజరైన 31 మంది పీఓలు, ఏపీఓలకు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ దినేష్‌కుమార్ శుక్రవారం షోకాజ్ నోటీసులు జారీ చేశారు. సంజాయిషీ ఇవ్వని వారిపై తగిన క్రమశిక్షణ చర్యలు తీసుకోవడంతో పాటు క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

బీజేపీ, టీడీపీ, జనసేన కూటమిని ఓడించాలి

ఒంగోలు టౌన్: రాష్ట్ర ప్రజలను దగా చేసిన బీజేపీ, దాని మిత్రపక్ష పార్టీలైన టీడీపీ, జనసేనలను చిత్తుగా ఓడించాలని భారత్ బచావో ప్రతినిధి డాక్టర్ గోపీనాథ్ పిలుపునిచ్చారు. బాపట్ల, గుంటూరు, నెల్లూరు, ప్రకాశం జిల్లాల పర్యటనలో భాగంగా శుక్రవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ గోపీనాథ్ మాట్లాడుతూ గత పదేళ్ల మోదీ పాలనలో దేశం తిరోగమనంలో పయనిస్తోందని విమర్శించారు. వారిని ఓడించాలని కోరారు. కార్యక్రమంలో జాతీయ ప్రతినిధి గూడూరి సీతామాలక్ష్మి, భారత్ బచావో వైస్ చైర్మన్ భాస్కర్‌రావు, సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరు రంగారావు, ఆవుల సుబ్రహ్మణ్యం, భీమవరపు సుబ్బారావు, రత్నశ్రీ తదితరులు పాల్గొన్నారు.

జీజీహెచ్ వద్ద చలివేంద్రం ప్రారంభం

ఒంగోలు టౌన్: రోజురోజుకు ఎండల తీవ్రత పెరిగిపోతున్న నేపథ్యంలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జీఎంసీ, జీజీహెచ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు డాక్టర్ సుధాకర్‌బాబు సూచించారు. శుక్రవారం స్థానిక జీజీహెచ్ వద్ద అసోసియేషన్ ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఉదయం 11 గంటల్లోపు, సాయంత్రం 4 గంటల తరువాత మాత్రమే బయటకు రావాలని, తప్పనిసరి పరిస్థితుల్లో బయటకు వస్తే తలకు టోపీ ధరించాలని సూచించారు. తరచుగా మంచినీళ్లు, మజ్జిగ సేవించాలని చెప్పారు. ప్రతిరోజూ చికిత్స కోసం వివిధ గ్రామాల నుంచి వేయి మంది వరకు జీజీహెచ్‌కు వస్తుంటారని, వారిని దృష్టిలో పెట్టుకుని మంచినీటి చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో గౌరవ ఉపాధ్యక్షుడు డాక్టర్ తిరుమలరావు, అధ్యక్షుడు డి.వెంకటరావు, అసోసియేట్ అధ్యక్షుడు విజయరాజు, కార్యదర్శి బి.ప్రసాద్, కోశాధికారి అయ్యల బాబు పాల్గొన్నారు.

టీడీపీ కూటమికి షాక్ మీద షాక్



2, 9 డివిజన్ల నుంచి వైఎస్సార్ సీపీలో చేరుతున్న వారిని ఆహ్వానిస్తున్న బాలినేని ప్రణీత్‌రెడ్డి



24వ డివిజన్ నుంచి వైఎస్సార్ సీపీలో చేరుతున్న వారిని స్వాగతిస్తున్న బాలినేని ప్రణీత్‌రెడ్డి

- ఒంగోలు నగరంలో వైఎస్సార్ సీపీలో చేరేందుకు క్యూ కడుతున్న నాయకులు, ప్రజలు
- 2, 9, 24 డివిజన్ల నుంచి పార్టీలో చేరిన వారిని ఆహ్వానించిన యువనేత బాలినేని ప్రణీత్‌రెడ్డి

ఒంగోలు: నగరంలో టీడీపీ కూటమికి దెబ్బమీద దెబ్బ తగులుతోంది. శివారు కాలనీలతో పాటు చివరకు నగరంలోని ముఖ్యమైన ప్రాంతాల నుంచి సైతం ఆ పార్టీని వీడి ప్రతిరోజూ ఎంతోమంది వైఎస్సార్ సీపీలో చేరుతున్నారు. తాజాగా శుక్రవారం స్థానిక 2వ డివిజన్, 9వ డివిజన్, 24వ డివిజన్ నుంచి పెద్ద ఎత్తున నాయకులు, ప్రజలు బాలినేని నివాసానికి చేరుకుని వైఎస్సార్ సీపీ యువనేత బాలినేని ప్రణీత్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు.

2వ డివిజన్ నుంచి 30 మందికిపైగా...

స్థానిక కేశవరాజుకుంటకు చెందిన కె.బాబీ, జి.శ్రీనివాసరావు, గడ్డం పవన్ కళ్యాణ్, సంకే శ్రీను, వాసు, సురేష్, శ్రీనివాస్, నాగశ్రీను, మరో 25 మంది టీడీపీ నాయకులు వైఎస్సార్ సీపీలో చేరారు. 9వ డివిజన్ నుంచి జనసేనకు చెందిన సాయి, నారాయణ, రుషి, మణికంఠ, రమణ, దుర్గ, దేవి, వంశీలు ప్రణీత్‌రెడ్డి చేతుల మీదుగా వైఎస్సార్ సీపీ కండువాలు కప్పుకున్నారు. ఈ సందర్భంగా ప్రణీత్‌రెడ్డి మాట్లాడుతూ ఏళ్ల తరబడి టీడీపీలో కొనసాగుతూ ఆ పార్టీ నుంచి ఎటువంటి ప్రయోజనం పొందలేకపోవడం, వైఎస్సార్ సీపీ వచ్చిన తర్వాత పార్టీలకు అతీతంగా వారికి ప్రయోజనం చేకూరడంతో వారంతా వైఎస్సార్ సీపీ పట్ల ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు చెప్పారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అంటే ప్రజల్లో ఒక నమ్మకం అని, ఆయన పట్ల విశ్వాసం ఎక్కువగా వ్యక్తమవుతుందని అన్నారు. రాబోయే రోజుల్లో మళ్లీ వైఎస్సార్ సీపీ ప్రభంజనం కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో అయినాబత్తిన జెసింతా రాణి, నాయక్, కృష్ణ, కార్పొరేటర్ వెన్నపూస శోభారాణి వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

24వ డివిజన్‌లో...

స్థానిక 24వ డివిజన్‌లో టీడీపీ, జనసేన కూటమికి చెందిన నాయకులు పెద్ద ఎత్తున బాలినేని నివాసానికి చేరుకుని బాలినేని ప్రణీత్‌రెడ్డి చేతులమీదుగా వైఎస్సార్ సీపీ కండువాలు కప్పుకున్నారు. నాగేంద్రనగర్ నుంచి బాలినేని నివాసం వరకు ర్యాలీగా వచ్చారు. నాగేంద్రనగర్‌కు చెందిన సురేష్, శ్రీను, గురువయ్య, కోటి, వాసు, కోటయ్య, మరో 25 మంది కలిసి కార్పొరేటర్ బేతంశెట్టి శైలజ, అచ్చిరాము ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీలో చేరారు. ఈ సందర్భంగా బాలినేని ప్రణీత్‌రెడ్డిని గజమాలతో సత్కరించారు. వైఎస్సార్ సీపీ డివిజన్ ఇన్‌చార్జి బాలిశెట్టి నాగేశ్వరరావు, డివిజన్ అధ్యక్షుడు తోట సత్యం, బొమ్మినేని మురళి, హరిబాబు, సిద్దు, డివిజన్ నాయకులు కోటి, అంకడు, వైఎస్సార్ సీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే బాలినేని సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరుతున్న రాచకొండ శ్రీనివాసశాస్త్రి

వైఎస్సార్ సీపీలోనే బ్రాహ్మణులకు సముచిత స్థానం

ఒంగోలు: వైఎస్సార్ సీపీలోనే బ్రాహ్మణులకు సముచిత స్థానం లభిస్తుందని అఖిల భారతీయ బ్రాహ్మణ ఫెడరేషన్ అధ్యక్షుడు రాచకొండ శ్రీనివాసశాస్త్రి అన్నారు. శుక్రవారం స్థానిక బాలినేని నివాసంలో ఎమ్మెల్యే, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి సమక్షంలో ఆయన వైఎస్సార్ సీపీలో చేరారు. పార్టీ కండువా వేసి బాలినేని ఆహ్వానించారు. ఈ సందర్భంగా శ్రీనివాసశాస్త్రి మాట్లాడుతూ టీడీపీ విధానాలు పూర్తిగా బ్రాహ్మణులకు వ్యతిరేకంగా ఉన్నాయన్నారు. నాడు చంద్రబాబు, నేడు ఆయన తనయుడు లోకేష్ వ్యవహారశైలి వల్ల కూడా బ్రాహ్మణులు తీవ్ర అన్యాయానికి గురయ్యారన్నారు. నాడు కరణీకాలను రద్దుచేసి ఎంతోమంది బ్రాహ్మణుల ఉసురు పోసుకున్నారని టీడీపీని విమర్శించారు. కానీ, వైఎస్సార్ మాత్రం బ్రాహ్మణులకు సముచిత గౌరవం కల్పించారన్నారు. ఆయన కోవలోనే ఆయన తనయుడు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పయనిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన పథకాలు నచ్చి ఇటీవల కమలాపురంలో బ్రాహ్మణ పెద్దలు సాయినాథశర్మ కూడా ముఖ్యమంత్రి సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరడం జరిగిందన్నారు. త్వరలో జరిగే ఎన్నికల్లో కూడా బ్రాహ్మణుల పట్ల అత్యంత ఆదరాభిమానాలు, ప్రేమాభిమానాలు, గౌరవాన్ని కనబరుస్తున్న బాలినేని శ్రీనివాసరెడ్డి గెలుపును ఆపడం ఎవరి తరం కాదన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఆదిపూడి గిరిజా శంకర శాండిల్య, మద్దులూరి హరిప్రేమ్‌నాథ్, ములుకుట్ల శ్రీరామచంద్రమూర్తి, మైనంపాటి సాయికుమార్, ఉప్పుగుండూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతోనే ఉజ్వల భవిష్యత్తు



47వ డివిజన్‌లో కరపత్రాలు అందించి ఓట్లు అభ్యర్థిస్తున్న బాలినేని శ్రీకావ్య

- ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి కోడలు శ్రీకావ్య
- నగరంలోని 47వ డివిజన్‌లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం

ఒంగోలు సెంట్రల్: జగనన్నతోనే రాష్ట్రానికి మంచి భవిష్యత్తు ఉంటుందని, పేదల అభ్యున్నతికి కోసం ఒంగోలు ఎమ్మెల్యే, తన మామయ్య బాలినేని శ్రీనివాసరెడ్డి ఎంతో కృషి చేశారని బాలినేని కోడలు శ్రీకావ్య ప్రజలకు వివరించారు. ఒంగోలులోని 47వ డివిజన్‌లో శుక్రవారం మహిళలతో మమేకం – స్త్రీ శక్తితో శచీదేవి కార్యక్రమంలో భాగంగా స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. డివిజన్‌లోని 1, 4, 5, 6 వీధుల్లోని నివాసాలకు వెళ్లి ఒంగోలు నియోజకవర్గంలో ఎమ్మెల్యే బాలినేని చేసిన అభివృద్ధిని వివరిస్తూ మన ఒంగోలు–మన వాసన్న కరపత్రాలు అందించారు. ఈ ఎన్నికల్లో బాలినేని శ్రీనివాసరెడ్డిని మంచి మెజార్టీతో గెలిపించాలని, తద్వారా ఒంగోలు నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకునేందుకు దోహదపడాలని కోరారు. గత ఐదేళ్లలో ఒంగోలులో ఎంతో అభివృద్ధి చేశారని, పేదల పక్షపాతిగా ఇళ్ల స్థలాలు అందించారని గుర్తుచేశారు. ఎమ్మెల్యేగా బాలినేని శ్రీనివాసరెడ్డిని, ఎంపీగా చెవిరెడ్డి భాస్కరరెడ్డిని గెలిపించాలని కోరారు. ముందుగా స్థానిక నాయకులతో కలిసి 6వ లైన్‌లోని చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముందుగా డివిజన్ ఇన్‌చార్జి చిట్టెంరెడ్డి శ్రీనివాసరెడ్డి, మహిళలు కలిసి బాలినేని శ్రీకావ్యకు బొకేలు, పూలమాలలు అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు చావల శ్రీనివాసులు, ఇన్‌చార్జి చిట్టెంరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఇప్పాల శివారెడ్డి, బూత్ కన్వీనర్లు సి.సుబ్రహ్మణ్యం, పసుపులేటి ఏడుకొండలు, నాయకులు ఈ సరసింహారావు, దిలీప్‌కుమార్, వాకా సుబ్బారెడ్డి, సునీల్, హరీష్, మనోజ్‌కుమార్, సీహెచ్ బాల మాలకొండయ్య, హరికృష్ణారెడ్డి, మాజీ వలంటీర్లు, గృహసారధులు పాల్గొన్నారు.

జగన్‌తోనే జనరంజక పాలన

- ఒంగోలు 47వ డివిజన్‌లో బాలినేని సతీమణి శచీదేవి ఎన్నికల ప్రచారం
- ఘనంగా స్వాగతం పలికిన ప్రజలు, అభిమానులు



ఇంటింటికి తిరిగి ఓట్లు అభ్యర్థిస్తున్న బాలినేని శచీదేవి

ఒంగోలు సెంట్రల్: రాష్ట్రంలో గత ఐదేళ్ల వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఒంగోలు నియోజకవర్గంలో ఎమ్మెల్యే, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి జనరంజక పాలన అందించారని బాలినేని సతీమణి శచీదేవి ప్రజలకు వివరించారు. మహిళలతో మమేకం – స్త్రీ శక్తితో శచీదేవి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఒంగోలు 47వ డివిజన్‌లోని చంద్రయ్యనగర్, ఎన్‌జీఓ కాలనీ 7, 8, 9 లైన్లలో వైఎస్సార్ సీపీ శ్రేణులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సచివాలయ, వలంటీర్ల వ్యవస్థల ద్వారా ప్రజల వద్దకే పాలన తీసుకొచ్చి పేదలు ఇంట్లోంచి బయటకు రావాల్సిన అవసరం లేకుండానే అన్ని రకాల ప్రభుత్వ సేవలను గడపగడపకు అందించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని కొనియాడారు. ఒంగోలులో నివాసాలు లేని నిరుపేదలకు సొంతింటి కల సాకారం చేసేందుకు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి ఎంతో కష్టపడి ఇంటి స్థలాలు అందించారని గుర్తుచేశారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఆయా స్థలాల్లో నివాసాలు నిర్మించి ఇచ్చేందుకు ఆయన సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. పెన్షన్‌దారులను పలకరించి సకాలంలో ఇబ్బందులు లేకుండా ఇంటి వద్దకే పెన్షన్లు అందాలంటే వైఎస్సార్ సీపీ ప్రభుత్వం రావాల్సిన ఆవశ్యకతను వివరించారు. ఇంటింటికి తిరిగి సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు మళ్లీ కొనసాగాలంటే ఎమ్మెల్యేగా బాలినేని శ్రీనివాసరెడ్డిని, ఎంపీగా చెవిరెడ్డి భాస్కరరెడ్డిని ఫ్యాన్ గుర్తుకు ఓటేసి గెలిపించుకోవాలని శచీదేవి కోరారు. ముందుగా చంద్రయ్యనగర్‌లోని వినాయకుని గుడి వద్ద ప్రత్యేక పూజలు చేశారు. డివిజన్ అధ్యక్షుడు చావల శ్రీనివాసులు ఆధ్వర్యంలో బాలినేని శచీదేవికి పూలమాలలు, బొకేలు అందించి ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ డివిజన్ అధ్యక్షుడు చావల శ్రీనివాసులు, ఇన్‌చార్జి చిట్టెంరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఇప్పాల శివారెడ్డి, బూత్ కన్వీనర్ కాంతమ్మ, ముఖ్య నాయకులు పుల్లగుజ్జు వేణుమాధవ్ (బుజ్జి), కొప్పోలు వెంకటేశ్వర్లు, అల్లూరయ్య, గోపి, మనోజ్, సాదా నరసింహారావు, యర్రంరెడ్డి రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

గోపాల్‌నగర్ సమగ్రాభివృద్ధికి బాలినేనిని గెలిపించండి

ఒంగోలు టౌన్: నగరంలోని అన్ని డివిజన్లను సమానంగా అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషిచేసిన ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డిని మళ్లీ గెలిపించాలని ఆయన సతీమణి బాలినేని శచీదేవి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం నగరంలోని గోపాల్‌నగర్‌లో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తిరుపతమ్మ గుడిలో ప్రార్థనలు నిర్వహించిన అనంతరం ఇంటింటికీ తిరిగి గత ఐదేళ్లలో ఒంగోలు అభివృద్ధికి కోట్లాది రూపాయల నిధులను ఎమ్మెల్యే బాలినేని తీసుకొచ్చినట్లు తెలిపారు. అభివృద్ధి, సంక్షేమంతో ముందుకు సాగారన్నారు. గోపాల్‌నగర్లోని శ్రీనివాస థియేటర్ నుంచి ఎక్స్‌టెన్షన్ దాకా టీడీపీ హయాంలో నిలిపివేసిన ప్రధాన రహదారి నిర్మాణాన్ని బాలినేని పూర్తి చేశారన్నారు. గడ్డికయ్యలలో సీసీ రోడ్లు, మురుగుకాలువలు నిర్మించినట్లు తెలిపారు. డివిజన్‌లో 592 మందికి ఇళ్ల స్థలాలు పంపిణీ చేశారని, ఎవరికైనా ఇంటి స్థలం రాకుంటే వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎన్నికల తర్వాత మిగిలిన వారికి కూడా ఇళ్ల స్థలాలు ఇచ్చి 9 నెలల్లో ఇళ్లు నిర్మించి ఇస్తామన్నారు. 5వ డివిజన్‌ను రూ.2.70 కోట్లతో అభివృద్ధి చేశారని వివరించారు. బాలినేని శ్రీనివాసరెడ్డిని మళ్లీ అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే గోపాల్‌నగర్ మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు. కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ ఇందేటి పద్మావతి, రంగారావు, వైఎస్సార్ సీపీ డివిజన్ అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి, డివిజన్ ఇన్‌చార్జి కరేటి కిరణ్‌బాబు, కో ఆర్డినేటర్ మనోహర్‌రెడ్డి, నగర బీసీ సెల్ జనరల్ సెక్రటరీ కొట్టూరి నివాస్, తాళ్లపాలెం శ్రీనివాసరావు, రోశయ్య, శేషారెడ్డి, ఎం.సంపత్‌రెడ్డి, శేషాద్రి, మాజీ కౌన్సిలర్ బొంతా గంగాధర్, వైఎస్సార్ సీపీ నాయకులు పల్లబోతు మోహన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీతోనే యాదవుల మనుగడ



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న బాలినేని ప్రణీత్‌రెడ్డి, కటారి శంకర్, తదితరులు

- పార్టీ నగర అధ్యక్షుడు కటారి శంకర్

ఒంగోలు: యాదవుల మనుగడ వైఎస్సార్ సీపీతోనే సాధ్యమని ఆ పార్టీ ఒంగోలు నగర అధ్యక్షుడు కటారి శంకర్ అన్నారు. శుక్రవారం స్థానిక ఏనుగుచెట్టు వద్ద ఉన్న ప్రమీల ఆహార్ విడిది గృహంలో నిర్వహించిన మీడియా సమావేశంలో శ్రీకృష్ణ ఫ్రెండ్స్ క్లబ్ జిల్లా అధ్యక్షుడు కుట్టుబోయిన కోటి యాదవ్, కమిటీ సభ్యులు రూపొందించిన యాదవుల సంక్షేమం, అభివృద్ధి కోసం బాలినేని అందించిన సహకారం, చేయూతకు సంబంధించిన కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమానికి పార్టీ యువనేత బాలినేని ప్రణీత్‌రెడ్డి, శంకర్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ యాదవులకు శాశ్వత యాదవ భవన్ కావాలని కోరగానే బాలినేని 70 గదుల విలువైన స్థలాన్ని కేటాయించడంతోపాటు యాదవులకు ఆరామక్షేత్రాన్ని కూడా రంగారాయుడు చెరువు పక్కన కేటాయించిన విషయాన్ని ప్రతిఒక్కరూ గమనించాలన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొఠారి రామచంద్రరావు మాట్లాడుతూ టీడీపీ ఎప్పుడూ యాదవులను ఓటుబ్యాంకుగా మాత్రమే వాడుకుందని విమర్శించారు. 2014, 2019 ఎన్నికల్లో జిల్లాలో ఒక ఎమ్మెల్యే సీటును కూడా యాదవులకు కేటాయించలేదని తెలిపారు. కానీ, వైఎస్సార్ సీపీ మాత్రం 2014, 2019లో బుర్రా మధుసూదన్‌యాదవ్‌కు టికెట్ కేటాయించడంతో పాటు 2024లో కూడా కనిగిరిలో దద్దాల నారాయణ యాదవ్‌కు సీటు కేటాయించి గౌరవించడం జరిగిందన్నారు. వైఎస్సార్ సీపీ సాంస్కృతిక విభాగం జోనల్ ఇన్‌చార్జి బొట్ల సుబ్బారావు మాట్లాడుతూ బాలినేనికి యాదవుల పట్ల అమితమైన ప్రేమ ఉందన్నారు. జెడ్పీ చైర్‌పర్సన్‌గా కాటం అరుణమ్మ, ఒంగోలు మున్సిపల్ చైర్మన్‌గా బాపట్ల హనుమంతరావుతో పాటు నేడు 9 మంది కార్పొరేటర్లను గెలిపించుకున్నారన్నారు. అంతేగాకుండా వైఎస్సార్ సీపీ ఒంగోలు నగర అధ్యక్షునిగా కటారి శంకర్‌ను, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా గత నాలుగేళ్లుగా కొఠారి రామచంద్రరావును నియమించిన ఘనత బాలినేని శ్రీనివాసరెడ్డికి దక్కుతుందన్నారు. బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చావలి శివ మాట్లాడుతూ బీసీ సెల్ రీజినల్ కో ఆర్డినేటర్‌గా బొట్ల రామారావు, సాంస్కృతిక విభాగం రీజనల్ కో ఆర్డినేటర్‌గా బొట్ల సుబ్బారావుతో పాటు ముగ్గురికి ప్రభుత్వ న్యాయవాదులుగా కూడా అవకాశం కల్పించారన్నారు. యాదవ సామాజిక వర్గం రాష్ట్ర మహిళా నాయకురాలు రావులపల్లి ధనలక్ష్మి యాదవ్, శ్రీకృష్ణ ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షుడు కుట్టుబోయిన కోటియాదవ్ మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ గెలుపు కోసం కృషిచేయడమే మన ముందున్న లక్ష్యమన్నారు. బాలినేని ప్రణీత్‌రెడ్డి మాట్లాడుతూ తన తండ్రి బాలినేని శ్రీనివాసరెడ్డి చివరిసారిగా పోటీచేసే ఎన్నికల్లో గెలిపించేందుకు ప్రతిఒక్కరూ అందిస్తున్న సహకారం మరువలేనిదని అన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు పటాపంజుల అశోక్, కటారి ప్రసాద్, జాజుల శ్రీనివాసరావు, తాళ్లపాలెం శ్రీను, డి.అప్పారావు, మల్లెబోయిన రాజు, చింతలపూడి నాని, కుట్టుబోయిన సురేష్, మిరియం శ్రీను, ఆవుల మహేష్ తదితరులు పాల్గొని యువనేత బాలినేని ప్రణీత్‌రెడ్డిని ఘనంగా సత్కరించారు.

సంక్షేమ పథకాలతోనే ఆర్థికాభివృద్ధి



ఈతముక్కలలో ఎన్నికల ప్రచారం చేస్తున్న దాచూరి గోపాల్‌రెడ్డి, కార్యకర్తలు



చీమకుర్తిలో ప్రచారం చేస్తున్న కౌన్సిలర్ గోగినేని అనసూర్యమ్మ వెంకటేశ్వర్లు

- ఈతముక్కల గ్రామంలో రూ.49.77 కోట్లతో సంక్షేమ పథకాలు

ఈతముక్కల (కొత్తపట్నం): గ్రామీణ ప్రాంతాల్లోని పేద కుటుంబాలు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్లుగా అమలు చేసిన సంక్షేమ పథకాలతో ఆర్థికంగా అభివృద్ధి చెందాయని, ఆయనను మళ్లీ సీఎం చేసుకునేందుకు అందరూ ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఒంగోలు ఎమ్మెల్యేగా బాలినేని శ్రీనివాసరెడ్డిని, ఎంపీగా చెవిరెడ్డి భాస్కరరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని మాజీ సర్పంచ్ దాచూరి గోపాల్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఈతముక్కల గ్రామానికి ఈశాన్య వైపున్న పల్లెపాలెంలో శుక్రవారం ఎన్నికల ప్రచారాన్ని ఆయన ప్రారంభించారు. ఇంటింటికి వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని కోరారు. గత ఐదేళ్లలో గ్రామంలో జరిగిన అభివృద్ధి, ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలపై కరపత్రాలు పంపిణీ చేశారు. ఈతముక్కల పంచాయతీ పరిధిలోనే గత ఐదేళ్లలో రూ.49.77 కోట్ల సంక్షేమ పథకాల నగదు లబ్ధిదారుల బ్యాంక్ అకౌంట్లలో జమైందని తెలిపారు. ఒక్కో ఇంటికి రూ.50 వేల నుంచి రూ.4 లక్షల వరకూ లబ్ధి చేకూరిందన్నారు. ఆ నగదుతో ఆయా కుటుంబాలు ఆర్థికంగా ఎదగడం చూస్తున్నామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మేడికొండ సునీత, ఎంపీటీసీ సభ్యురాలు బండారు రుక్మిణమ్మ, వైఎస్సార్ సీపీ గ్రామ అధ్యక్షుడు అడిగోపుల లక్ష్మీనారాయణ, షేక్ బాజీ, కొక్కిలగడ్డ శ్రీనివాసరావు, చాపల స్వాములు, చాపల శ్రీనివాసరావు, చేనేత సొసైటీ మాజీ అధ్యక్షుడు అడిగోపుల లక్ష్మీనారాయణ, ఎస్టీసెల్ అధ్యక్షురాలు అద్దూరి పుల్లమ్మ, మీరయ్య, సామంతుల వెంకటనారాయణరెడ్డి, కుమారి, మేడికొండ అర్జున్‌రావు, నాయుడు బ్రహ్మయ్య, నాయకులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించండి...

చీమకుర్తి: సంతనూతలపాడు అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మెల్యేగా వైఎస్సార్ సీపీ తరఫున పోటీ చేస్తున్న మంత్రి మేరుగు నాగార్జునను, బాపట్ల ఎంపీగా పోటీచేస్తున్న నందిగం సురేష్‌ను గెలిపించాలని చీమకుర్తిలోని 2వ వార్డు కౌన్సిలర్ గోగినేని అనసూర్యమ్మ వెంకటేశ్వర్లు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి శుక్రవారం సాయంత్రం చీమకుర్తి పట్టణంలోని 21వ పోలింగ్ బూత్ పరిధిలో ప్రచారం నిర్వహించారు. అభ్యర్థుల బ్యాలెట్ పత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో 1వ వార్డు కౌన్సిలర్ తప్పెట బాబూరావు, గోగినేని భాస్కర్, పాలడుగు సుబ్బారావు, దుడ్డు మార్క్, రామాంజనేయులు, స్థానికులు పాల్గొన్నారు.

టీడీపీ కూటమి అంతమే మాలల పంతం

- దళిత ఐక్యవేదిక జాతీయ అధ్యక్షుడు చప్పిడి వెంగళరావు

ఒంగోలు: టీడీపీ కూటమి అంతమే మాలల పంతమని మాల యువసేన వ్యవస్థాపకుడు, దళిత సంఘాల ఐక్యవేదిక జాతీయ అధ్యక్షుడు చప్పిడి వెంగళరావు అన్నారు. శుక్రవారం స్థానిక అంబేద్కర్ భవన్‌లో నిర్వహించిన మాల ప్రతినిధుల ఆత్మీయ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రస్తుత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో చంద్రబాబు కూటమి అంతం దిశగా మాలలు పంతం పట్టి వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించుకునేందుకు కృషి చేయాలన్నారు. మన రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత నేడు మనందరిపైనే ఉందన్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఒంగోలు ఎమ్మెల్యేగా బాలినేని శ్రీనివాసరెడ్డి, ఎంపీగా చెవిరెడ్డి భాస్కరరెడ్డిని గెలిపించుకోవడం ద్వారా జగనన్నను మరో మారు ముఖ్యమంత్రిని చేసుకుందామన్నారు. సమావేశంలో మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు మేడికొండ విద్యాసాగర్, మాల యువసేన జిల్లా అధ్యక్షుడు సురేష్, మాలభేరి జిల్లా అధ్యక్షుడు ప్రియతమ్, ఒంగోలు నియోజకవర్గ మాల సంఘాల కన్వీనర్ కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న వెంగళరావు